క్లుప్తంగా

డిపో అభివృద్ధికి కృషి



నెహ్రూసెంటర్ : ఆర్టీసీ డిపో అభివృద్ధికి ఉద్యోగులంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్ సూచించారు. మానుకోట డిపోను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్టోబర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు నగదు బహుమతి అందజేసి ప్రశంసించారు. అనంతరం కురవి, మరిపెడ బస్టాండ్ ప్రాంగణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



గూడూరు : మండలంలోని మట్టెవాడ శివారు దొరవారి తిమ్మాపురం గ్రామంలోని ఆదివాసీ కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్వెటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతినిధులు పి.వరప్రసాద్, నీలిమా రఘువీర్, కపిల వేణుగోపాల్ రెడ్డి, మాధవపెద్ది వెంకటరెడ్డి, వెంకన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



మరిపెడ/మరిపెడ రూరల్ : క్షయ (టీబీ) వ్యాధిని సమన్వయంతో నిర్మూలిద్దామని మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో సిబ్బందితో కలిసి రవి మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల్లో దగ్గు, జ్వర పీడితులు 45 మందిని గుర్తించి వారి వద్ద నుంచి శాంపిల్స్ సేకరించామన్నారు. టీబీని అంతం చేయడానికి బీసీజీ వ్యాక్సిన్ ఉందన్నారు. సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, అనిత, రవికుమార్, నర్సయ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో శుభ్రత పాటించాలి

దంతాలపల్లి : ప్రభుత్వ ఆస్పత్రిలో శుభ్రత పాటించాలని జిల్లా ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రజావైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆయన వైద్యులతో మాట్లాడుత.. గర్భిణిలకు అందించే ఆరోగ్య సేవలను మెరుగుపర్చాలన్నారు.వైద్యులు చైతన్య, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు, సూపర్‌వైజర్ సుజాత, ఫార్మసిస్ట్ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోరాటాల పేరుతో బీఆర్ఎస్ హడావుడి

- సీపీఐ ప్రధాన కార్యదర్శి విజయసారథి



కురవి : అభివృద్ధి పేరిట దళిత, గిరిజనులకు చెందిన వందలాది ఎకరాల భూమిని గతంలో బీఆర్ఎస్ పార్టీ లాక్కొని, నేడు పోరాటాల పేరుతో హడావుడి చేయడం ఆ పార్టీ నాయకులకు సిగ్గుచేటని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశం తురక రమేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు, శ్మశానవాటికలు, పల్లెప్రకృతి వనాల పేరిట దళిత, గిరిజనుల భూములను లాక్కొని బజారున పడేసిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులదని విమర్శించారు. 2025 పార్టీ సభ్యత్వాలను శ్రేణులకు అందజేశారు.

శిథిలావస్థలో రైల్వేస్టేషన్ భవనం

- బ్రిటిష్ కాలంనాటిలో నిర్మాణాలు
- వర్షాకాలంలో కురుస్తున్న బుకింగ్ కార్యాలయం
- కొత్త భవనాలు నిర్మించాలని డిమాండ్



గార్ల రైల్వేస్టేషన్ భవనం

గార్ల : బ్రిటిషుల కాలంలో నిర్మించిన గార్ల రైల్వేస్టేషన్ భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నాటి నుంచి నేటివరకు ఈ భవనంలోనే రైల్వే టికెట్లు, రిజర్వేషన్ బుకింగ్ జారీచేస్తున్నారు. ఈ భవనాలు శిథిలం కావడంతో వర్షాకాలంలో కురుస్తుండటంతో విధులు నిర్వహించే రైల్వే అధికారులు, క్లర్క్‌లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గార్ల రైల్వే స్టేషన్‌కు ఏడాదికి రూ.కోటిపై చిలుకు ఆదాయం వస్తున్నా, రైల్వే ఉన్నతాధికారులు నూతన భవనాల నిర్మాణాల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని మండల ప్రజలతోపాటు రైల్వే ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అంతంత ఆదాయం ఉన్న గుండ్రాతిమడుగు, పోచారం రైల్వేస్టేషన్లకు కొత్త భవనాలు నిర్మించారు.. కానీ, ఆదాయం వచ్చే గార్ల స్టేషన్‌కు నేటికీ కొత్త భవనం నిర్మించక పోవడంలో రైల్వే అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఆరునెలల క్రితం స్టేషన్ పక్కన రేకులషెడ్డు సైతం కూలిపోయినా, ఇప్పటికి మరమ్మతులు చేపట్టలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైల్వే స్టేషన్‌కు కొత్తభవనం నిర్మించి కూలిపోయిన రేకులషెడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

'బీజేపీపై పోరాటానికి సన్నద్ధం కావాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

గార్ల : దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలకు సన్నద్ధం కావాలని ఎస్‌కేఎం కార్మిక జేఏసీ రాష్ట్ర నాయకుడు జడ సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం సీపీఎం కార్యాలయంలో జరిగిన బీజేపీ పార్టీయేతర అఖిలపక్ష నాయకుల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 23న గార్లలో, 26న జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అఖిల పక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, తాళ్లపల్లి కృష్ణగౌడ్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జంపాల వెంకన్న, అలువాల సత్యవతి, ఈశ్వర్‌లింగం, అజ్మీర వెంకన్న, పోతుల నరసింహారావు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

గంగారం : పేదల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాణాలను త్యాగం చేసిన వారిని మరువొద్దని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మండలంలోని కోడిశెలమిట్టకు చెందిన ఈశాల లక్ష్మి(గంగక్క) ఇటీవల మృతిచెందగా సంతాప సభ మండల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా నర్సయ్య హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదలు, పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారన్నారు.

డాటాఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ



మాట్లాడుతున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మద

డోర్నకల్ : సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు డోర్నకల్, గార్ల మండలాలతో పాటు డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని 88 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లు హాజరయ్యారు. ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మద, డోర్నకల్, గార్ల ఎంపీడీఓలు, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంఈఓ ఆంగోత్ లక్ష్మా, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసు ఎదుట నిరసన



కేసముద్రం : దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4వేల పింఛన్‌ను తక్షణమే మంజూరు చేయాలని మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట సీపీఎం, సీఐటీయూ నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చాగంటి కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, జలేందర్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి



తొర్రూరు రూరల్: గుర్తూరులో జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



మరిపెడ రూరల్: ఎల్లంపేటలో..



కురవి: కొత్తూరు(జీ)లో..

పెద్దవంగర : ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ముదిరాజ్ మత్స్యశాఖ సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు పులిగుజ్జ శ్రీధర్ అన్నారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మత్స్యకార దినోత్సవాన్ని గురువారం మండలంలోని చిట్యాల గ్రామంలో జెండాను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. ముదిరాజ్‌లు, ఆర్థికంగా, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. ముదిరాజ్ నాయకులు ఉపాధ్యక్షుడు నారబోయిన రమేష్, కార్యదర్శి గుంటుక వెంకన్న, డైరెక్టర్ల పాక యాకయ్య, గుంటుక రమేష్, పాక జగదీష్, సురేష్, పులుగుజ్జ వెంకన్న, నాయకులు దాసరి రాములు, వెంకన్న, చిన్న నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని జెండాలు ఆవిష్కరించారు.

తొర్రూరు రూరల్ : మండలంలోని గుర్తూరు, వెలికట్ట, అమ్మాపురం గ్రామాల్లో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ర్యాలీలు నిర్వహించి, సంఘం జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘం నాయకులు కొత్తూరు రమేష్, కొత్తూరు ఐలయ్య, బోయిని సాంబయ్య, పిట్టల చింటు, గుట్కా భిక్షం, బ్రహ్మయ్య, ముత్తయ్య, గంట దశరథం, బోయిని రాజేష్, గంట కుమార్, సాదుల యాకాంబ్రం, సంపత్, వెంకన్న, రవీందర్, యాకాంబ్రం పాల్గొన్నారు.

నెల్లికుదురు : ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రపం, మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించకుని మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం జెండా ఎగుర వేశారు.

డోర్నకల్ : డోర్నకల్‌తో పాటు పలు గ్రామాల్లో గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ సెంటర్‌లో ముదిరాజ్ మహాసభ పట్టణ అధ్యక్షుడు మామిడి రామ్మూర్తి సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మాదా శ్రీనివాస్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో హక్కులు సాధించుకోవాలి

మరిపెడ రూరల్ : మత్స్యకారులు ఐక్యతతో హక్కులు సాధించుకోవాలని ఎల్లంపేట మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బత్తెం లక్ష్మణ్ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఎల్లంపేటలో నిర్వహించగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు గుడిసె దేవేందర్, సీహెచ్ వెంకన్న, నాగయ్య, బొద్దు ఆంజనేయులు, చెన్నయ్య, దుండి వీరన్న, గుడిసె శ్రీను, బత్యం సైదులు, అశోక్, పులిగుజ్జ వెంకన్న, అశోక్ పాల్గొన్నారు.

కురవి : మండలంలోని కొత్తూరు(జీ) గ్రామంలో, సీరోలు మండలం ఉప్పరిగూడెంలో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాను ఎగురవేశారు. కట్ల కరుణాకర్, ఎల్లయ్య, పంజా నాగేశ్వర్‌రావు, పొన్నబోయిన మల్లేషం, సీరోలులో ఉపేందర్, కొప్పెర వెంకన్న, నాగటి అయోధ్య, విజయస్వామి, పేర్ల వెంకన్న, కొప్పెర రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



చేపపిల్లలను పంపిణీ చేస్తున్న సంజీవరెడ్డి

కేసముద్రం : మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతోందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా అందించిన చేపపిల్లలను గురువారం ఆయన మత్స్యకారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఉదయశ్రీ, ఏఓ వెంకన్న, జిల్లా మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ దామెర శ్రీనివాస్, మూల భూలోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి

గార్ల : మండలంలోని సత్యనారాయణపురం నుంచి కన్నాయిగూడెం పంట పొలాలకు వెళ్లే రైతులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కన్నాయిగూడెం వెళ్లే రహదారిని ఆయన పరిశీలించారు. కన్నాయిగూడెం ప్రాంతంలో గార్ల, బయ్యారం మండలాలకు చెందిన రైతుల పంటపొలాలు ఉన్నాయని, అటువైపు వెళ్లేందుకు రహదారి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పి.వెంకటేశ్వర్లు, ప్రశాంత్, సతీష్, సుధాకర్, నాగేశ్వరరావు, రాములు, వీరయ్య పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య



కల్యాణ్ (ఫైల్)

నెల్లికుదురు: మద్యం మత్తులో ఓ యువకుడు గురువారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని రాజులకొత్తపల్లిలో గ్రామానికి చెందిన ఆకారపు కల్యాణ్ (25) మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఇటీవల తల్లిదండ్రులతో కలసి బంధువుల ఇంటికి వెళ్లాడు. అనంతరం తల్లిదండ్రులను బంధువుల వద్దే ఉంచి ఇంటికి వచ్చారు. జీవితంపై విరక్తి చెంది ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ఆకారపు వెంకటాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కుంచర రాజు, తమ్మడపల్లి ప్రవీణ్, రమేశ్ ముగ్గురు కలసి నెల్లికుదురు మండల కేంద్రంలో రేషన్ లబ్ధిదారుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించేందుకు బియ్యాన్ని సేకరిస్తున్నట్లు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. ఈ ముగ్గురుపై కేసు నమోదు చేసి రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ఏటిలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి

బయ్యారం : ప్రమాదవశాత్తు ఏటిలో పడి మతిస్థిమితం లేని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం పాకాల ఏటిలో చోటు చేసుకుంది. మండలంలోని బంజారతండాకు చెందిన తేజావత్ సుక్కి (55) గతకొంతకాలం నుంచి మతిస్థిమితం కోల్పోయింది. ఈ నెల 19న రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు ప్రయత్నిస్తున్న క్రమంలో గురువారం తండా సమీపంలోని ఏటిలో మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు మృతురాలి కుమారుడు రాఘవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి పేర్కొన్నారు.

క్రైం కార్నర్

అక్కపై దాడికి పాల్పడిన తమ్ముడికి జైలు

మహబూబాబాద్ రూరల్ : ఇంటి స్థలం కొనుగోలు వివాద ఘటనలో అక్కపై దాడికి పాల్పడిన తమ్ముడికి 15 నెలల జైలు శిక్ష, రూ.12 వందల జరిమానా విధిస్తూ మహబూబాబాద్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తిరుపతి గురువారం తీర్పు వెలువరించారు. మహబూబాబాద్ మండలం కొల్లగుట్ట తండాకు చెందిన గుగులోత్ మధు ఇదే తండాకు చెందిన భూక్య హచ్య తన ఇంటి స్థలం అమ్ముతున్నారని తెలుసుకున్నాడు. ఈ విషయం మధు తన మేనమామ భూక్య శ్రీనుకు తెలిపి 2020 మార్చి 27వ తేదీన రూ.23 వేలు హచ్యకు చెల్లించాడు. అదేరోజు మధు, తన తల్లి మంగమ్మ, తమ్ముడు మహేశ్ కలిసి శ్రీను ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఆ భూమిని నేనే తీసుకుంటానని శ్రీను పేర్కొనడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో శ్రీను.. మంగమ్మను రాయితో కొట్టి గాయపరిచాడు. ఈ ఘటనపై మధు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి చీర రమేశ్ బాబు విచారణ చేపట్టి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సీడీఓ సురేశ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ఏపీపీ ఏ.లత కోర్టులో వాదనలు వినిపించారు. మంగమ్మపై దాడికి పాల్పడి నేరం నిరూపణ కావడంతో శ్రీనుకు 15 నెలల కారాగార శిక్ష, రూ.12 వందల జరిమానా విధిస్తూ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తిరుపతి తీర్పు వెలువరించారని కోర్టు డ్యూటీ అధికారి గొడిశాల సురేశ్ తెలిపారు.

అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలి

బయ్యారం : అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ అనుబంధ విశ్వకర్మ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చేరాల జలేంద్రాచారి డిమాండ్ చేశారు. గురువారం బయ్యారంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చంద్రయ్య, నాయకులు లక్ష్మయ్య, నాగేశ్వరరావు, రాము, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మహబూబాబాద్ అర్బన్ : జమాండ్లపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్‌రెడ్డి ప్రారంభించారు.

భోజనంలో నాణ్యత పాటించాలి

తొర్రూరు రూరల్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య సూచించారు. గురువారం పోలెపెల్లి, ఫత్తేపురం గ్రామాల్లోని ప్రభుత్వ స్కూళ్లను తనిఖీ చేసి, భోజనం తయారు తీరును పరిశీలించారు.

ఎంసీపీఐలో చేరిక

కేసముద్రం : మండలంలోని పెనుగొండ శివారు మద్రితండాకు చెందిన సుమారు 50 మంది ఎంసీపీఐలో చేరినట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ మద్రిపల్లి మొగిలి, జాటోత్ బిచ్చానాయక్ గురువారం తెలిపారు. పార్టీచేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు.

పరామర్శ

కురవి : మండలంలోని నేరడ శివారు ఎలకచెట్టు తండా పరిధిలోని మేగ్యాతండాకు చెందిన ఈర్యానాయక్ ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఈర్యా నాయక్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించి పరామర్శించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మరిపెడ రూరల్/కురవి : మండలంలోని బాల్యతండా జీపీ కార్యాలయంలో ఉమ్మడి వీరారం గ్రామ యువనాయకులు బుర్ర నవీన్, జర్పుల విజయ్ గురువారం సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సీరోలు మండలం చింతపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ పంపిణీ చేశారు.

జిల్లా కోఆర్డినేటర్‌గా కృష్ణమూర్తి

నెహ్రూసెంటర్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోఆర్డినేటర్‌గా కమ్మగాని కృష్ణమూర్తిని నియమించినట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు గురువారం తెలిపారు. జిల్లాలో బీసీల అభివృద్ధికి పాటుపడతానని కృష్ణమూర్తి తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

కేసముద్రం : కేసముద్రం ఎంపీడీఓగా జె.క్రాంతి గురువారం బాధ్యతలను స్వీకరించారు. నిజామాబాద్ నుంచి బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

గంగారం : టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడిగా మత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సువర్ణపాక సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా చింత శ్రీనివాస్, వట్టం అనూష, కోశాధికారి బానోత్ వీరులాల్, కార్యదర్శులు అరుణ, లలితాదేవి, ప్రశాంత్, ఆడిట్ కమిటి వీరస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ..

కేసముద్రం : ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా కొమ్ము నాగార్జున, అధికార ప్రతినిధిగా జల్లె అనిల్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా

సంక్షిప్త సమాచారం

జల్లె హరీష్, మంద ప్రవీణ్, శరత్, కార్యదర్శిగా పందుల అజిత్, వల్లందాసు శ్రీనాథ్‌లను ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అదే విధంగా మాదిగ యువసేన మండల అధ్యక్షుడిగా వినయ్, జిల్లా కార్యదర్శి బిర్రు యుగేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మంద విక్రమ్‌లను ఎన్నుకున్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి

తొర్రూరు రూరల్ : దూదేకుల కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీసీ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావుకు ఆ సంఘం నాయకులు వినతిపత్రాన్ని హనుమకొండలో గురువారం అందజేశారు. సంఘం నాయకులు ఎస్‌కే అంకూస్, ఎండీ రహీం మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న దూదేకులు బీసీ-బీలో ఉండడం ద్వారా ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


ధర్నాను జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: బీజేపీ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న జరిగే ర్యాలీ, ధర్నాలను జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువరాం జిల్లా కేంద్రంలో అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ విధానాలను తిప్పకొట్టేలా పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు.

సమస్యను పరిష్కరించాలి

మహబూబాబాద్ : గ్రూపు తరపున రూ.13లక్షల రుణం తీసుకుంటే బ్యాంక్ మేనేజర్ వ్యక్తిగత లోన్‌గా చూపించడం ఎంత వరకు సమంజసమని గ్రూపు లీడర్ జి.మనీషా ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆమె ఆందోళన చేశారు. ఈ సందర్భంగా మనీషా మాట్లాడుతూ..గ్రూపు తరపున ఇచ్చిన రుణాన్ని వ్యక్తిగతంగా తన పేరున తీసుకున్నట్లు ఉందని దాంతో రుణం ఇవ్వడం లేదన్నారు. విషయం తెలుసుకున్న ఆర్పీ జహీరా అక్కడి చేరుకుని గ్రూపు సభ్యులతో మాట్లాడారు. ఆ తర్వాత బ్యాంక్ సిబ్బందితో సమస్యను పరిష్కరించాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల స్వచ్ఛభారత్



గూడూరు : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్వచ్ఛభారత్ చేపట్టారు.కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు రోడ్డును శుభ్రం చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

దంతాలపల్లి : మహిళలు ఆర్థికంగా ఎదగాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్ అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్లలో గురువారం స్వయం సహాయక సంఘాలు, రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, బ్యాంక్ లింకేజీ తదితర రుణాలపై వారు అవగాహన కల్పించారు.

'నేతకాని' సమస్యలు పరిష్కరించాలి

గంగారం : నేతకానిల సమస్యలు పరిష్కరించాలని మడగూడెం గ్రామ నేతకాని హక్కుల పోరాట సమితి నాయకులు రాజం నరసయ్య, దుర్గం ముత్తయ్యలు అన్నారు.ఈ సందర్భంగా వారు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. నాయకులు భద్రయ్య, రాజం ధర్మయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4ఉద్యోగానికి ఎంపికైన జీపీ కార్యదర్శి

డోర్నకల్ : మండలంలోని కొత్తదుబ్బతండా పంచాయతీ కార్యదర్శి గుడిబోయిన లోకేష్ గ్రూప్-4 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కురవి మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన లోకేష్ 2019లో కొత్తదుబ్బతండా పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరాడు. ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో ఉద్యోగం సాధించి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.

డీఈఓను కలిసిన నాయకులు

మహబూబాబాద్ అర్బన్ : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పీఆర్‌టీయూ, టీటీయూ, టీఎస్‌యూటీఎఫ్, రాష్ట్ర, జిల్లా నాయకులు డీఈఓ రవీందర్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు.

పుస్తక పఠనంతోనే మేధాశక్తి

మహబూబాబాద్ అర్బన్ : పుస్తక పఠనంతోనే విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని గిరిజన మహిళా డిగ్రీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రఫుల్ల అన్నారు. గురువారం కళాశాలలో గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకలను నిర్వహించారు.

మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మృతి

గార్ల : గార్లలోని బెస్తబజారుకు చెందిన మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు కాముని కొమరయ్య (72) గురువారం మృతిచెందాడు. మృతుడి భౌతిక కాయంను వివిధ పార్టీల నాయకులు సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

వ్యతిరేక విధానాలపై పోరాడాలి

మహబూబాబాద్అర్బన్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వ వ్యతిరేక విధానలపై పోరాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు. మోసంగి మురళి, ఇందుభారతి, మల్లం యశ్వంత్, రాజు, హుస్సేన్ నాయక్, గోవర్ధన్, నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలు సరికాదు

పెద్దవంగర/బయ్యారం : నిర్బంధాలు, ప్రజా వ్యతిరేక విధానాలు సరికాదని బీఆర్ఎస్ పెద్దవంగర మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ బయ్యారం మండల నాయకుడు ఏనుగుల ఐలయ్య అన్నారు. గురువారం ఆయా మండలాల బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అనుమతిని నిరాకరించడం అప్రజాస్వామికం

తొర్రూరు : మానుకోట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ధర్నాకు అనుమతి నిరాకరించడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

'ప్రశ్నించిన వారిని జైలుకు పంపారు'

మహబూబాబాద్ రూరల్ : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి, జైల్లో పెట్టిన నాటి పాలకులు ధర్నాలు, రాస్తారోకోలు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయటం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ నేత శంతన్ రామరాజు అన్నారు.

నెల్లికుదురు: ప్రశ్నపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్సై



కేసముద్రం: జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు



డోర్నకల్: ప్రశ్నపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ



శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పలువురు తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయా మండలాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలకు అధికారులు బహుమతులు అందజేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



తొర్రూరు: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఎస్సై ఉపేందర్



నర్సింహులపేటలో..



దంతాలపల్లిలో..



కురవి: పరీక్ష పత్రాలు అందజేస్తున్న నిర్వాహకులు